# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 శనివారం 02 నవంబర్ 2024

Digital Edition


## చట్టాన్ని ఉల్లంఘించిన వారికి సినిమా చూపిస్తాం.



ప్రజా గొంతుక డెస్క్ రెడ్ బుక్ రెండు చాప్టర్లు ఓపెన్ అయ్యాయని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. అమెరికా పర్యటనలో భాగంగా అట్లాంటాలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. “చట్టాన్ని ఉల్లంఘించిన వారికి కచ్చితంగా సినిమా చూపిస్తాం. సందేహం లేదు.. త్వరలోనే రెడ్బుక్ మూడో చాప్టర్ కూడా తెరుస్తాం. యువగళం పాదయాత్రలో నన్ను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. రెడ్బుక్కు భయపడుతున్న జగన్.. గుడబ్బుక్ తీసుకొస్తానంటున్నారు. బుక్లో ఏమి రాయాలో ఆయనకు అర్థం కావట్లేదు. గతంలో సోషల్మీడియాలో పోస్టు పెడితే కేసులు పెట్టి లుకౌట్ నోటీసులు ఇచ్చేవారు. నోటీసులకు భయపడకుండా ఎన్ఆన్ఐలు నిలబడ్డారు.రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్తాం. రాష్ట్రానికి పెట్టుబడులు కూడా తీసుకెళ్లాలి. సంక్షేమం అంటే ఏమిటో ఎన్టీఆర్ చూపించారు. ప్రపంచంలో తెలుగువారు తలెత్తుకొని తిరిగే పరిస్థితి తీసుకొచ్చారు. ఎన్టీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో ఎప్పుడూ ముందుంటాం. మీరు ఎన్ఆర్ఐలు కాదు.. ఎంఆర్ఎలు అని పిలుస్తా. ఎంఆర్ఎ అంటే ‘మోస్ట్ రిలయబుల్ ఇండియన్’ అని అర్థం. ఏపీలో కూటమి గెలుపు ప్రపంచంలో ఉన్న ప్రతి ఒక్క తెలుగువారిది” అని లోకేశ్ అన్నారు.

## జీవితాల్లో వెలుగు దీపం పథకం



ప్రజా గొంతుక డెస్క్ దీపం 2.0’ కేవలం వంటింట్లో వెలుగు కోసం మాత్రమే కాదు.. ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగు తీసుకురావాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.దీపం 2.0’ కేవలం వంటింట్లో వెలుగు కోసం మాత్రమే కాదు.. ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగు తీసుకురావాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఏలూరు జిల్లా జగన్నాథపురంలో ఏర్పాటు చేసిన సభలో పవన్ మాట్లాడారు. “ప్రజలు మాపై భరోసాతో ఉన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా చేసి మాపై ఎంతో బాధ్యత పెట్టారు. వైకాపా చేసిన దోపిడీ కారణంగా అనేక ఇబ్బందులు తలెత్తాయి. వైకాపాను ప్రజలు తరిమికొట్టినా, కేవలం 11 సీట్లకే పరిమితమైనా వారి నోళ్లు ఆగడం లేదు. కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. సామాజిక మాధ్యమాల ద్వారా ఏది పడి అది మాట్లాడుతాం అంటే మాత్రం చూస్తూ ఊరుకోం. మాది మంచి ప్రభుత్వమే కానీ మెతక ప్రభుత్వం కాదని వైకాపా నేతలు గుర్తు పెట్టుకోవాలి. సోషల్ మీడియాలో ఆడబిడ్డలను ఇబ్బంది పెట్టే విధంగా పోస్టులు పెడుతున్నారు. ప్రభుత్వం ప్రతి విషయాన్ని గమనిస్తోంది. ఆడబిడ్డల భద్రత విషయంలో ఏమాత్రం తేడా వచ్చినా తీవ్రమైన నిర్ణయాలు తీసుకుంటాం.జగన్ సోదరి షర్మిల.. ‘నా ప్రాణాలకు రక్షణ కావాలి. అదనంగా సెక్యూరిటీ కల్పించాలి అని అడిగారు. అమ్మా.. మీ అన్న కల్పించలేకపోయాడేమో కానీ.. మీ ప్రాణాలకు కూటమి ప్రభుత్వం రక్షణగా ఉంటుంది. ఒక బాధ్యతగల నాయకురాలిగా మీరు ఎన్ని విమర్శలైనా చేయొచ్చు. మీరు అప్పీల్ చేసుకోండి.. సీఎం దృష్టికి తీసుకెళ్లి మీకు రక్షణ కల్పించే బాధ్యత మేం తీసుకుంటాం అన్నారు.

## విద్యార్థులకు మంచి భవిష్యత్తు లక్ష్యం



ప్రజా గొంతుక డెస్క్ విద్యార్థుల బాధలు తెలిసిన రేవంత్ రెడ్డి సీఎంగా వున్నారని, విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉండాలనే లక్ష్యంతో రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని మంత్రి సీతక్క అన్నారు. ఇవాళ సచివాలయంలో పంచాయతీరాజ్ గిరిజన అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క మీడియాతో మాట్లాడుతూ.. అందుకే ఎన్నడు లేని విధంగా హాస్టల్, గురుకుల విద్యార్థులకు డైట్ కాస్మోటిక్ 40% పెంచడం జరిగిందని, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా విద్యార్థులకు 40 శాతం చార్జీలను పెంచిన సీఎంకి ధన్యవాదాలు తెలిపారు. డైట్ చార్జీలు ఏడేండ్లుగా, కాస్మెటిక్ చార్జీలు గత 16 సంవత్సరాలుగా పెరగలేదని ఆమె అన్నారు. ఏడు సంవత్సరాల క్రితం డైట్ చార్జీలు కొంచెం పెంచి.. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రచారం చేసుకుందని, ఏడేళ్లుగా ధరలు విపరీతంగా పెరిగిన అనుగుణంగా డైట్, కాస్మెటిక్ ఛార్జీలు పెంచలేదని ఆమె మండిపడ్డారు. దీంతో పిల్లలు అర్థాకలితో ఇబ్బందులు పడ్డారని, విద్యా శాఖకు బీఆర్ఎస్ చేసింది శూన్యమని ఆమె మండిపడ్డారు. బీర్ఎస్ హయాంలో విద్య వ్యవస్థ నాశనమైందని ఆమె అన్నారు.పదేళ్ళు అధికారంలో ఉండి టాయిలెట్స్ కట్టలేదు.. తాగు నీరు, మౌలిక వసతులు కల్పించలేదని మంత్రి సీతక్క విమర్శించారు. ఈ సమస్యలను గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డి పాఠశాలల్లో మౌలిక సదుపాయల కల్పన కోసం ప్రత్యేక దృష్టి పెట్టారని, డైట్, కాస్మెటిక్ చార్జీలు పెంచడంతో 7.65 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి జరగనుందన్నారు. పిల్లలకు కడుపునిండా భోజనం పెట్టాలని పెరిగిన ధరలకు అనుగుణంగా డైట్, కాస్మెటిక్ చార్జీలను పెంచిన సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. ఇక హాస్టల్ విద్యార్థులు అర్థాకలితో అవస్థలు పడాల్సిన అవసరం లేదని, పెంచిన చార్జీలతో విద్యార్థులకు పోషకాహారం అందించాల్సిన బాధ్యత టీచర్లది హాస్టల్ సిబ్బందిది అని ఆమె అన్నారు. హాస్టల్ విద్యార్థులకు డైట్, కాస్మెటిక్ చార్జీలు గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లిస్తామని ఆమె తెలిపారు. పెంచిన చార్జీలు అందుకుబోతున్న విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఇదే విద్యార్థులకు అసలైన దీపావళి అని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు.

## రూ.13 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత..

ప్రజా గొంతుక డెస్క్ శంషాబాద్ ఎయిర్పోర్టులో భారీగా డ్రగ్స్ పట్టుబడింది. దాదాపు 13 కోట్ల రూపాయల విలువైన హైడ్రోపోనిక్ గంజాయిని డీఆర్ఎ అధికారులు పట్టుకున్నారు. బ్యాంక్ నుంచి హైదరాబాద్కు వచ్చిన ఓ వ్యక్తి వద్ద భారీ మొత్తంలో గంజాయిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు.రాజీవగాంధీ అంతర్జాతీ విమానాశ్రయంలో (శంషాబాద్ ఎయిర్పోర్టు) భారీగా డ్రగ్స్ పట్టుబడింది. దాదాపు 13 కోట్ల రూపాయల విలువైన డ్రగ్స్ను డీఆర్ఎ అధికారులు పట్టుకున్నారు. బ్యాంకాక్ నుంచి తీసుకువస్తున్న హైడ్రోపోనిక్ గంజాయి ఎయిర్పోర్టు అధికారులకు చిక్కింది. బ్యాంకాక్ నుంచి వస్తున్న ఓ ప్రయాణికుడికి చెందిన లగేజ్ను తనిఖీ చేశారు. అయితే వ్యక్తిపై అనుమానం వ్యక్తం చేసిన అధికారులు లగేజ్ను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ క్రమంలోనే భారీగా డ్రగ్స్ బయటపడింది.అయితే సదరు వ్యక్తి గంజాయిని తరలిస్తున్న విధానాన్ని చూసి అధికారులు కూడా షాక్కు గురయ్యారు. తినే పదార్థం కేలోర్స్లో హైడ్రోపోనిక్ గంజాయిని తరలించేందుకు యత్నించాడు ఆ వ్యక్తి. దీంతో గంజాయిని స్వాధీనం చేసుకున్న ఎయిర్పోర్టు అధికారులు కెలోక్స్ ప్యాకెట్లు హైడ్రోపోనిక్ గంజాయి తీసుకువస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేశారు.

## ఏం ఉద్ధరించారని పాదయాత్ర



ప్రజా గొంతుక డెస్క్ పార్టీ కార్యకర్తల ఆకాంక్షలమేరకు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తానని కేటీఆర్ ప్రకటించారు. అయితే కేటీఆర్ పాదయాత్ర వార్తలపై కేంద్రమంత్రి బండి సంజయ్ ఆయనపై విమర్శలు గుప్పించారు. పనిలో పనిగా కాంగ్రెస్ ప్రభుత్వంపైనా మండిపడ్డారు బండి సంజయ్. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. పాదయాత్ర చేస్తా అనడానికి సిగ్గు ఉండాలన్నారు. ఏం ఉద్ధరించారని పాదయాత్ర చేస్తా అంటున్నవ్ కేటీఆర్ అని ప్రశ్నించారు. “మేం పాదయాత్ర చేస్తే దాడులు చేశారు. ముందు కేసీఆర్ను ఫామ్ హౌస్ నుంచి బయటకు రమ్మను. తాగి, తింటూ కేసీఆర్ ఎంజాయ్ చేస్తున్నాడు. నాయకుడు లేని నావ బీఆర్ఎస్. కేటీఆర్ను జనం చీధరించుకుంటున్నారు” అంటూ వ్యాఖ్యలు చేశారు. ఆరు గ్యారంటీలను అమలు చేశామని పాదయాత్ర చేసే దమ్ము కాంగ్రెస్కు ఉందా అని ప్రశ్నించారు. రైతు భరోసా ఉందో లేదో తెల్వదని. బోనస్ ఇస్తారో లేదో చెప్పరని మండిపడ్డారు. 29 జీవోను రద్దు చేయకపోతే ఊరుకోమని హెచ్చరించారు. ఏడాది పాలనలో ఒక్క హామీ అమలు కాలేదన్నారు. కర్ణాటకలో ఉచిత బస్సు పథకం రద్దు చేస్తున్నారన్నారు. దీపావళికి ఏవో బాంబులన్నారని.. ఇప్పుడు సైలెంట్ అయ్యారన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒక్కటే.. స్కాములన్నీ ఏమయ్యాయో చెప్పాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

## రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తా



ప్రజా గొంతుక డెస్క్ పార్టీ కార్యకర్తల ఆకాంక్షల మేరకు ఖచ్చితంగా రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేస్తా అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సామాజిక మాధ్యమం ఎక్స్ లో కేటీఆర్ ప్రజలతో మాట్లాడుతూ.. పలువురు పాదయాత్రపై ప్రత్యేకంగా ఈ అంశంలో కేటీఆర్ అభిప్రాయాన్ని కోరారు. మీరేప్పుడు పాదయాత్ర చేస్తారని అడిగారు. దీనికి స్పందించిన కేటీఆర్ ఖచ్చితంగా పాదయాత్ర ఉంటుందని వెల్లడించారు. దాదాపు గంటన్నపాటు సాగిన ఈ సంభాషణలో కేటీఆర్ అనేక అంశాలపై తన అభిప్రాయాలను ప్రజలతోపంచుకున్నారు.తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ పాలన ఒక శాపంగా మారిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే ఉద్దేశాలు ఏమాత్రం లేవు అందుకే అబద్ధాల మీద, అసత్యాల మీద సమయం గడుపుతూ ప్రజలను మోసం చేస్తున్నారు. గత పది నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ చేసిన ఒక్క మంచి కూడా గుర్తుకు రావడం లేదన్నారు. అబద్ధపు హామీల మీద ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ నుంచి ఇంతకంటే గొప్ప పరిపాలన ఆశించలేమన్నారు, తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రాజకీయ వేధింపులను ప్రారంభించింది అన్నారు. అయితే వీటికి భయపడేది లేదని కేటీఆర్ అన్నారు.తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రాజకీయ వేధింపులను ప్రారంభించింది అన్నారు. అయితే వీటికి భయపడేది లేదని కేటీఆర్ అన్నారు. సన్నవడ్లకు కూడా బోనస్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ హామీ బోగస్ గా మారిందని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మి ఓట్లు వేసి మద్దతు ధర లేక రైతుబంధు లేక నష్టపోతున్న రైతన్నల తరపున పోరాడుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలన ప్రమ్ ఢిల్లీ, టూ ఢిల్లీ, ఫర్ డీల్లీ అన్నట్లుగా తయారైందని ఎద్దేవా చేశారు.

# పార్థివ దేహానికి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించిన




తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రాక్షి నరసింహ  ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:నల్లగొండ: నవంబర్:01

నల్లగొండ జిల్లా నిడమనూరు మండల కేంద్రానికి చెందిన అప్పల మారయ్య గౌడ్ తల్లి అప్పల లింగమ్మ  స్వర్గస్తురాలైనారు ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుని ప్రార్థిస్తూ స్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించిన వారిలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రాక్షి నరసింహ ,అప్పల మారయ్య, అప్పల ఏడుకొండలు, కంచి సైదులు , తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు

# సమగ్ర కుటుంబ సర్వేకు గ్రామప్రజలు,సహకరించాలి.






గ్రామ,పంచాయతీకార్యదర్శి రవి గౌడ్.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.

తెలంగాణప్రభుత్వం,రాష్ట్రవ్యాప్తంగాసామాజిక, ఆర్థిక, విద్య,ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వే సమగ్ర ఇంటింటా కుటుంబసర్వేనునవంబర్06.2024నుండిప్రారంభిస్తున్న,నేపథ్యంలో ముందస్తుగా నవంబర్ 01.2024నుండినవంబర్03.2024వరకుఅధికారులుగ్రామంలోఎన్నిఇండ్లుఉన్నాయని దానికి అనుగుణంగాముందస్తు సర్వేలోభాగంగాస్టిక్కర్స్ ను ఇంటింటికి వెళ్లిఇంటి ముందుఎన్యూమరేటర్లు అతికించనున్నారు.(150)ఇండ్లకిఒకఎన్యుమరేటర్,నుప్రభుత్వంనియమించింది.కావున గ్రామ ప్రజలు వారి వారి వివరాలను అధికారులకు,చూయించి సహకరించాల్సిందిగా చాగాపురంగ్రామపంచాయితీ కార్యదర్శిరవిగౌడ్ గ్రామప్రజలకుతెలియజేశారు.

# ప్రెస్ నోట తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులుగా



## చింతల లక్ష్మీనారాయణ

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం

వెంకిర్యాల గ్రామానికి చెందిన చింతల లక్ష్మీనారాయణ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులుగా నియామకం అయినారు. తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాటాలలో పాల్గొని మంచి గుర్తింపు పొందిన ఉద్యమ నాయకుడు లక్ష్మీనారాయణ. తెలంగాణ ఉద్యమ నాయకులు కీర్తిశేషులు జిట్టా బాలకృష్ణారెడ్డికి సన్నిహితుడుగా ఉంటూ ఆయన వెంట అనేక పోరాట ఉద్యమాల్లో పాల్గొని ఉద్యమాన్ని ఉధృతం చేసిన ఉద్యమ నాయకులు చింతల లక్ష్మీనారాయణ. ఉద్యమ పోరాటంలో  చురుకుగా పాల్గొన్న ఆయన ను గుర్తించి  రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ నియామకం చేశారు. చింతల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నియామకం చేసినటువంటి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. నా వంతుగా తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం చెప్పిన మేనిఫెస్టో ప్రకారం తెలంగాణ ఉద్యమకారులకు హక్కులు సాధించేవరకు తెలంగాణ ఉద్యమకారుల పక్షాన నిలబడి పోరాటం చేస్తానని అన్నారు. ఈ యొక్క నియామకానికి సహకరించిన ఫోరం పెద్దలందరికీ మరియు ఉద్యమకారులకు తెలంగాణ ఉద్యమాభి వందనాలు తెలియజేశారు.

# తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులుగా చింతల లక్ష్మీనారాయణ

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామానికి చెందిన చింతల లక్ష్మీనారాయణ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ సభ్యులుగా నియామకం అయినారు. తెలంగాణ ఉద్యమంలో అనేక పోరాటాలలో పాల్గొని మంచి గుర్తింపు పొందిన ఉద్యమ నాయకుడు లక్ష్మీనారాయణ. తెలంగాణ ఉద్యమ నాయకులు కీర్తిశేషులు జిట్టా బాలకృష్ణారెడ్డికి సన్నిహితుడుగా ఉంటూ ఆయన వెంట అనేక పోరాట ఉద్యమాల్లో పాల్గొని ఉద్యమాన్ని ఉధృతం చేసిన ఉద్యమ నాయకులు చింతల లక్ష్మీనారాయణ. ఉద్యమ పోరాటంలో  చురుకుగా పాల్గొన్న ఆయన ను గుర్తించి  రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ నియామకం చేశారు. చింతల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నియామకం చేసినటువంటి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. నా వంతుగా తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం చెప్పినట్లు మేనిఫెస్టో ప్రకారం తెలంగాణ ఉద్యమకారులకు హక్కులు సాధించేవరకు తెలంగాణ ఉద్యమకారుల పక్షాన నిలబడి పోరాటం చేస్తానని అన్నారు. ఈ యొక్క నియామకానికి సహకరించిన ఫోరం పెద్దలందరికీ మరియు ఉద్యమకారులకు తెలంగాణ ఉద్యమాభి వందనాలు తెలియజేశారు.

# ఘనంగా ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ జన్మదిన వేడుకలు





ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కేక్ కట్ చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు
ఎంసిహెచ్ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమం
ప్రజాగొంతుక(మెదక్ ప్రతినిధి):



మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ జన్మదినోత్సవాని పురస్కరించుకోని శుక్రవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ ను కట్ చేశారు. అనంతరం మెదక్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం రామాలయం దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వెల్కంబోర్డు దగ్గరలోని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం మెదక్ మాతా శిశు ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ తో పాటు అన్నదాన కార్యక్రమాని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జీవన్ రావ్, బొజ్జ పవన్, కౌన్సిలర్ లు దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, దాయర లింగం, అవారి శేఖర్, సమి, నిఖిల్, గోదల సాయి, మెంగని విజయలక్ష్మి, జ్యోతి కృష్ణ, హరిత, బట్టి సులోచన, స్వరూప, సుభాష్ చంద్ర బోస్, మన్సుర్ అలీ, ఉమర్, వేణు, మాయ శ్రీను, నరేష్, బాని, గాడి రమేష్, మంగ రమేష్, లింగోజి, ప్రవీణ్, భూపతి రాజు, సత్యం, గూడూరి అరవింద్ గౌడ్, గూడూరి శంకర్ గౌడ్, ప్రభాకర్, భూపతి, మహిపాల్, బోయిని కిషన్, దేవుల, లక్కరు శ్రీనివాస్, నాగరాజు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన ఎం జె పి మందమర్రి విద్యార్థిని మాసు అక్షర

ప్రజా గొంతుక న్యూస్ మందమర్రి మండలం




పొన్నారం గ్రామపంచాయతీ చెందిన మాసు సంతోష్ కుమార్ సావిత్రి ల కూతురు మాసు అక్షర చదువుతోపాటు ఆటల్లో రాణిస్తుంది. జిల్లాస్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి జట్టుకి ఎంపిక కావడం జరిగింది.02-11-2024 నుండి 04-11-2024 జరిగే ఈ పోటీల్లో అక్షర పాల్గొననుందని ఎం జె పి మందమరి ప్రిన్సిపల్ మంజుల పి.డి విశాల పీ.ఈ.టి స్వరూప తెలిపారు. ఉపాధ్యాయ బృందం మరియు తోటి విద్యార్థులు అక్షరను అభినందించారు

# ఘనంగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ జన్మదిన వేడుక





ప్రజాగొంతుక( పాపన్నపేట):

శుక్రవారం రోజున ఏడుపాయల వన దుర్గ భవాని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఏడుపాయల్లో కేక్ కట్ చేశారు ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పబ్బతి ప్రభాకర్ రెడ్డి డిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంత్ అప్ప పాపన్నపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవింద నాయక్ పార్టీ సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి,మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి గౌస్ పాషా, మాజీ ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్, మల్లప్ప, రమేష్ గౌడ్, సత్య గౌడ్,నరేందర్ గౌడ్, మోసేటి కిష్టయ్య,  ఎండి ఆబేద్, భరత్ గౌడ్, తదితరులు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

# అందని ద్రాక్షగా చర్ల మండల ఏజెన్సీ విద్య

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ఏజెన్సీలో విద్య అందని ద్రాక్షగా మారిపోతుంది.గుడిసెలు కిందనే ఏజెన్సీలో పాఠ్యాంశాల బోధన బిల్డింగులు నిర్మించాలని న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఎండిఓ.ఎమ్మార్వో. ఎం.ఈ.ఓ వినతి పత్రం అందజేత.పూర్తిగా ఏజెన్సీ మండలమైన చర్లలో నాలుగు పంచాయతీలు బక్క చింతల పాడు రామచంద్రాపురం కిష్టారం పాడు  కొర్కట్పాడు గ్రామాలలో పాఠశాలలు ఉన్నప్పటికీ అవి గుడిసెలకే పరిమితమైనవీ తప్పితే బిల్డింగులు లేవని టీచర్లు కూడా అర కోరగా ఉన్నారని బిల్డింగులు నిర్మించాలని కోరుతూ ఎమ్మార్వో ఎండిఓ  ఎంఈఓ లకు వినతి పత్రాలు సమర్పించడం జరిగింది.అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ చర్ల దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నామని ప్రగల్బాల్ పలుకుతున్న ప్రభుత్వాలు ఎక్కడ అభివృద్ధి చేశాయో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. నిర్బంధ విద్య పేరుతో గ్రామాలలో విద్యాసంస్థలు నిర్మించి బిల్డింగులు ఇవ్వకుండా నిధులు ఇవ్వకుండా ఎక్కడ పాఠాలు చెప్పుకోవాలో ఈ ప్రభుత్వాలు మాకు తెలియజేయాలని వారన్నారు విద్యా రంగానికి వేల కోట్ల రూపాయలు కేటాయిస్తున్నామని చెప్పిన ప్రభుత్వాలు ఏజెన్సీలో ఎందుకు బిల్డింగులు కట్టలేకపోయిందో చెప్పాలని ఆయన ప్రశ్నించారు ఏజెన్సీలో విద్యను ఆదివాసీలకు అందనివ్వకుండా చేయడంలో భాగమేనని వారు అన్నారు వారు చదువుకుంటే వీరు చేసే దోపిడీ వ్యవస్థ చేస్తున్న నూతన చట్టాల వివరాలు తెలుస్తాయి కాబట్టి అవి తెలియకుండా ఉండటం కోసమే ఆదివాసి బిడ్డలకు విద్యను అందనీ ద్రాక్షలా మారుస్తున్నారు.అరకోర సౌకర్యాలతో ఏజెన్సీలో విద్యార్థులకు విద్యను అందిస్తున్నారు.

# తెలంగాణలో 3 కొత్త రైలు మార్గాలు.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



తెలంగాణలో రైల్వే కనెక్టివిటీ పెంచేందుకు రైల్వే శాఖ కసరత్తు చేస్తోంది. అందులో భాగంగా కొత్త రైలు మార్గాలు నిర్మిస్తోంది. తాజాగా.మరో మూడు ప్రాతిపాదిత లైన్ల ద్వారా రాష్ట్రంలో ట్రైన్ల కనెక్టివిటీ పెరగనుంది. సికింద్రాబాద్ - వాడి మధ్య 194 కి.మీ మేర నాలుగు లైన్ రైల్వే విస్తరణకు అడుగులు పడుతున్నాయి. డోర్నకల్-మిర్యాలగూడతో పాటు కరీంనగర్-హసన్‌పర్తి కొత్త మార్గాలకు కూడా డీపీఆర్‌లు సిద్ధం అయ్యాయి. కేంద్రం ఆమోదం తెలిపి బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తే పనులు ప్రారంభం కానున్నాయి.తెలంగాణలోని రైలు ప్రయాణికులకు తీపి కబురు. రెల్వే కనెక్టివిటీ మరింత పెరగనుంది. ప్రయాణికులకు ఉపయోగపడే మూడు ప్రతిపాదిత రైల్వే ప్రాజెక్టులు కీలకదశలో ఉన్నట్లు సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు తెలిపారు. పుణే, ముంబయి వైపు వెళ్లే సికింద్రాబాద్-వాడి మార్గం ప్రస్తుతం రెండు లైన్లతో ఉండగా.. దాన్ని విస్తరించనున్నారు. క్వాడ్రాప్లింగ్ (నాలుగు లైన్ల)కు విస్తరించేందుకు సౌత్ సెంట్రల్ రైల్వే సిద్ధమవుతోంది. ఈ లైన్ ప్రాజెక్టుకు సంబంధించి డీపీఆర్ ఇప్పటికే రైల్వే బోర్డుకు అందింది. బోర్డు అనుమతి లభిస్తే.. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1న కేంద్రం ప్రవేశపెట్టే బడ్జెట్‌లో ఈ ప్రాజెక్టు మంజూరు అవుతుందని రైల్వేశాఖ ఉన్నతాధికారులు భావిస్తున్నారు.దాంతో పాటుగా తెలంగాణలో మరో రెండు లైన్ల మంజూరుకు అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. కరీంనగర్-హసన్‌పర్తితో పాటు డోర్నకల్-మిర్యాలగూడ కొత్త రైల్వే లైన్లకు సంబంధించిన డీపీఆర్‌లు సిద్ధమయ్యాయి. ఇవి కొంతకాలం క్రితమే రైల్వే బోర్డుకు చేరాయి. ఈ మూడు రైల్వే ప్రాజెక్టుల అంచనా వ్యయం రూ.7,840.37 కోట్లుగా నిర్ణయించారు.

# నాగార్జున సాగర్ ను ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం గా మారుస్తాం

రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం: నవంబర్:01





నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్, బుద్ధవనం పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంలో స్టార్ హోటల్ నిర్మాణంతో పాటు, వాటర్ స్పోర్ట్స్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.శుక్రవారం అయన నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ వద్ద ఉన్న బుద్ధవనం పరిసర ప్రాంతాలను శ్రీ రామచంద్ర మిషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కమలేష్ డి.పాటిల్ (దాజి )తో కలిసి పరిశీలించారు.ముందుగా విజయ విహార్ లో బుద్ధవనం లే-అవుట్ ,విజయ విహార్ లేఔట్లను పరిశీలించారు .మొత్తం 270 ఎకరాల విస్తీర్ణంలో వ్యాపించి ఉన్న బుధవనంలో ఉన్న విశేషాలను రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండి .ప్రకాష్ రెడ్డి , బుద్ధవనం కన్సల్టెంట్ శివనాగిరెడ్డిలు మంత్రికి,దాజికి వివరించారునాగార్జునసాగర్ ,బుద్ధవనానికి ఆసియా ఖండంలోని పలు దేశాల నుండి బౌద్ధులు ఇక్కడికి వస్తారని ,ప్రత్యేకించి శ్రీలంక, ఇతర ఆసియా ఖండాల నుండి ఎక్కువ మంది వస్తారని ,వారికి అవసరమైన సౌకర్యాలు, వసతులు కల్పించాల్సి ఉందని ,అప్పుడు ఇంకా ఇతర దేశాల నుండి సైతం బౌద్ధులు ఇక్కడికి వచ్చేందుకు అవకాశం ఉందని మంత్రి అన్నారు. బుద్ధవనం పరిసర ప్రాంతాలతో పాటు, విజయ విహార్ లో ఉన్న స్థలం వివరాలు, అలాగే నాగార్జునసాగర్ చుట్టుపక్కల ఉన్న ప్రభుత్వ భూముల వివరాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములపై సర్వే నిర్వహించి వివరాలు సమర్పించాలని ఈ సందర్భంగా మంత్రి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ఆదేశించారు అనంతరం మంత్రి, దాజితో కలిసి బుద్ధవనం పక్కన ఉన్న విపస్యన ధ్యాన కేంద్రం పరిసర ప్రాంతాలను, ఇతర ప్రదేశాలను పరిశీలించారు .ఆ తర్వాత స్థానిక శాసనసభ్యులు కె.జయవీర్ క్యాంపు కార్యాలయంలో మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.నాగార్జున సాగర్ ను అభివృద్ధి చేసేందుకు, ప్రత్యేకించి పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు పర్యటకశాఖ తరఫున చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. బుద్ధవనం చూడడానికి ప్రపంచంలోని ఇతర దేశాల నుండి ఆసియా దేశాల నుండి ఎంతోమంది భౌద్దులు ,ఇతరులు వస్తున్నారని,ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయడంలో భాగంగా సౌకర్యాలను కల్పించేందుకు, ముఖ్యంగా బుద్ధవనం పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో స్టార్ హోటల్ నిర్మాణం, నాగార్జునసాగర్ రిజర్వాయర్లో వాటర్ స్పోర్ట్స్ ను పెద్ద ఎత్తున అభివృద్ధి చేసేందుకు హైదరాబాద్ సమీపంలో ఉన్న రామచంద్ర మిషన్ వ్యవస్థాపక అధ్యక్షులు దాజితో కలిసి సందర్శించినట్లు తెలిపారు .స్టార్ హోటల్, వాటర్ స్పోర్ట్స్ తో పాటు, ఈ ప్రాంతంలో అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండే విధంగా కాటేజీల నిర్మాణాన్ని చేపట్టనున్నామని, నాగార్జునసాగర్ తో పాటు, నాగార్జునసాగర్ నియోజకవర్గంలో నూటికి నూరు శాతం పెద్ద ఎత్తున టూరిజాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి వెల్లడించారు.అంతకుముందు విజయ్ విహార్ లో స్థానిక శాసనసభ్యులు కే.జయవీర్ మాట్లాడుతూ, నాగార్జునసాగర్ ను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు మంచి అవకాశాలు ఉన్నాయని, ప్రత్యేకంగా కృష్ణా నది సమీపంలో ఉండడం ,కొండలు ,ఇక్కడ పరిసరాలు ,బుద్ధవనం పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు మంచి ఆస్కారం ఉందన్నారు .రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఎం డి ప్రకాష్ రెడ్డి,ఓఎస్ డి. సూధన్ రెడ్డి, బుద్ధిష్ట్ కన్సల్టెంట్ శివనాగిరెడ్డి, బుద్ధవనం డిజైనర్, ఇంచార్జ్ శ్యాంసుందర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 3న బీసీ గర్జనను విజయవంతం చేయాలి బీసీ జేఏసీ:....

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:నల్లగొండ జిల్లా:నవంబర్:01





నల్లగొండ జిల్లా మిర్యాలగూడ లో జరుగనున్న బీసీ గర్జనను విజయవంతం చేయాలని బీసీ జెఏసి కోరింది. శుక్రవారం మధ్యాహ్నం ఒంటిగంట కు మిర్యాలగూడ జ్యోతిబా పూలే బీసీ భవన్ లో జెఏసి నాయకులు తమ్మడ బోయిన అర్జున్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో అన్న భీమోజు నాగార్జున చారి కోల సైదులు ముదిరాజ్ దాసరాజు జయరాజు తిరుమలగిరి అశోక్ మారం శ్రీనివాస్ బంటు సైదులు బిజెపి బీసీ నాయకులతో సన్నాహక సమావేశం వివిధ బీసీ కుల సంఘాల నేతల తో సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి శాసన మండలి సభ్యులు తీన్మార్ మల్లన్న, ఆర్.కృష్ణయ్య, నేతి విద్యాసాగర్,రిటైర్డ్ ఐ ఏ ఎస్ చిరంజీవులు మేకపోతుల నరేందర్ గౌడ్ తదితరులు ముఖ్య నాయకులు హాజరై బీసీ లందరూ వెనకకు నెట్టబడడం ఎలా జరిగింది నెట్టిన వాళ్ళని వెనకకు తోసేయడానికి రంగం సిద్ధం అవుతుందని చెప్పడానికి విచ్చేయుచున్నారు బీసీల బతుకులు మార్చడానికి విచ్చేయుచున్నారు తప్పనిసరిగా హాజరు కావలసిందిగా బీసీ బంధువులందరికీ కోరుతూ సమావేశాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమం లో జంగిరాల నాగరాజు నల్లగంతుల నాగభూషణం మరియు రజక కుల బంధువులందరూ గాదుగోని మహేష్ గౌడ్ మరియు గౌడ కుల సంఘ సభ్యులు అందరూ పున్న రాములు మరియు పద్మశాలి కుల సంఘ సభ్యులందరూ, క్రాంతి శ్రీనివాస్ యాదవ్ చేగొండి మురళి యాదవ్ మరియు యాదవ సంఘ సభ్యులు అందరూ ఈశ్వర చారి మరియు చారి సంఘ సభ్యులందరూ ఆధారపు మురళి నక్క శేఖర్ కొంకా రేవంత్ కుమార్ బంటు దుర్గయ్య ముదిరాజు సంఘ సభ్యులు వడ్డెర కుల సంఘ సభ్యులు అందరూ శాతానికుల సంఘ సభ్యులు అందరూ తదితరులు పాల్గొన్నారు..

## కార్తీక మాసం సందర్భంగా విశేష పూజలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం సీతారామచంద్రస్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ కాశీ ఉమారామలింగేశ్వర దేవస్థానంలో విశేష పూజలు నిర్వహించటం జరుగుతుందని సీతారామచంద్రస్వామి దేవాలయం కార్యనిర్వహణ అధికారి ఎల్.రమాదేవి తెలియజేశారు. ఈరోజు ఈవో కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాలు, సూచనల మేరకు, రామాలయానికి అనుబంధ దేవాలయమైన శ్రీ కాశి ఉమారామలింగేశ్వర స్వామి దేవాలయంలో నెల రోజులు విశేష పూజలు నిర్వహించనున్నట్లు తెలియజేశారు. కార్తీక మాసం నెల రోజులు ఉదయం సాయంత్రం దేవాలయానికి వచ్చే భక్తులకు ప్రసాద వితరణ చేయనున్నామన్నారు. కార్తీక మాసంలో నాలుగు సోమవారాలు వస్తాయని,కాగా ఆ నాలుగు సోమవారాలు శివ కళ్యాణం జరిపించనున్నట్లు తెలియజేశారు. కార్తీక పౌర్ణమి విశేష పూజలను,నవంబర్ 27వ తారీఖున నదీహారతి నిర్వహించనున్నామని,సదరు , స్థానికులు భక్తుల సహకారం ఎ లో అవసరం అన్నారు.ఈవో రమాదేవి. ముఖ్యంగా దేవాలయం ఆధ్వర్యంలో నిర్వహించబోయే ప్రత్యేక పూజలకు మహిళా భక్తులు అధికంగా విచ్చేసే అవకాశం ఉన్నందున, వారికోసం కార్తీకదీపాలను ఏర్పాటు చేయనున్నామన్నారు,భద్రాద్రి రామాలయంతో పాటుగా అంతటి విశేష చరిత్ర కలిగిన శివాలయానికి ఇంకా ప్రాముఖ్యతను తీసుకువచ్చే విధంగా చేసే ప్రయత్నంలో భాగంగా,దేవాదాయ శాఖ సెక్రెటరీ,కమిషనర్ సలహాలు సూచనల మేరకు ఆలయంలో విశేష కార్యక్రమాలను ఈవో తెలియజేశారు.ఈ రోజుల్లో నిర్వహించబోయే సాంస్కృతిక స్థానికంగా ఉండే కళాకారులను.ఆహ్వానించబోతున్నామని,కార్తీక మాస విశిష్టతను అందరికీ తెలియజేసే విధంగా ప్రవచనాలను ఏర్పాటు ఈవో తెలియజేశారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాజీ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట నవంబర్ 1



హనుమకొండ జిల్లా శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన బిల్లా శ్రీనివాస్, ఊకంటి రాజిరెడ్డి, లోకలబోయిన మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, మరణ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, మాజీ వరంగల్ జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి. మృతుల కుటుంబాలను పరమార్శించి,ప్రగాఢ సానుభూతి తెలియజేసి,ఆర్థిక సహాయం అందజేశారు. మృతులపై వివరాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మృతుల కుటుంబాలకు ధైర్యం చెప్పారు. వీరితో పాటు ఈ కార్యక్రమంలో శాయంపేట మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పత్తిపాక బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పసుల ప్రవీణ్, ఉపాధ్యక్షుడు వైద్యుల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి ఆదిరెడ్డి, సహాయ కార్యదర్శి తుడుం రవీందర్, మాజీ బిఆర్ఎస్ పార్టీ వార్డ్ మెంబర్లు రూపిరెడ్డి రాజిరెడ్డి, చల్లా సమ్మిరెడ్డి, మాందాడి రాజు, పల్లెబోయిన రామరాజు, బిఆర్ఎస్ పార్టీ శాయంపేట గ్రామ అధ్యక్షుడు గాదె రాజేందర్, మండల యూత్ అధ్యక్షుడు మారేపల్లి మోహన్, కుసుమ రమేష్, పోతుగంటి సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎనుమరేషన్ బ్లాక్ లో ఇళ్ల జాబితా తయారీ పకడ్బందీగా చేపట్టాలి,ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కరింగ్ వెయ్యాలి: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు నవంబరు 1: ఎనుమరేషన్ బ్లాక్ లో ఇళ్ల జాబితా తయారీ పకడ్బందీగా చేపట్టాలనీ, ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కరింగ్ వెయ్యాలనీ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.శుక్రవారం నూగురు వెంకటాపురం మండలంలోని, బొల్లారం, నూగురు, చొక్కాల గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 6 వ తేదీ నుండి చేపట్టే సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే లో భాగంగా హౌస్ లిస్టింగ్ ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కరింగ్ చేస్తున్న తీరును జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.అనంతరం ఏటూరు నాగారం మండలంలోని ముళ్ళకట్ట గ్రామంలోహౌస్ లిస్టింగ్ ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కరింగ్ చేస్తున్న తీరును జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,జిల్లా లోని ప్రతి ఎనుమరేషన్ బ్లాక్ లో ఒక్క ఇల్లు కూడా వదిలివేయకుండ ఇళ్ల జాబితా తయారీ పకడ్బందీగా చేపట్టాలనీ, ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కరింగ్ వేయాలని అధికారులను సూచించారు. హౌస్ లిస్టింగ్ చేయు సమయం లో ఇంటి యజమాని పేరు, ఫోన్ నంబర్ నమోదు చేసుకోవాలని తెలిపారు.మండల అభివృద్ధి అధికారులు, మండల తాహసిల్దార్లు, మండల పంచాయతీ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శులతో, ఎనిమిరేటర్స్, సూపర్వైజర్లతో సమన్వయం చేసుకొని ఏ రోజు ఏ గ్రామం నందు, ఏ వార్డు నందు హౌస్ లిస్టింగ్ జరుగుతుందో దానికి సంబంధించిన వివరాలు ప్రజలందరికీ ముందస్తు గా తెలియ చేయాలని సూచించారు.శనివారం, ఆదివారం రెండు రోజులు హౌస్ లిస్టింగ్ ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి స్టిక్కరింగ్ చేయడం, ప్రతి ఇంటికి సంబంధించిన వివరాలు తీసుకోవడం కొరకు ఎనుమరేటర్స్ ఇంటింటికి రావడం జరుగుతుందనీ, జిల్లా ప్రజలందరూ వారు వారి ఇంటి వద్ద ఉండాలని ఈ యొక్క సర్వేకు సహకరించాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు,అంగన్వాడీ టీచర్లు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.

## నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ...స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం జిల్లాలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ అన్నారు.శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ రామగుండంలోని సింగరేణి కమ్యూనిటీ హాల్ లో సామాజిక ఆర్థిక రాజకీయ కుల సర్వేకు సంబంధించి శిక్షణ, మెటీరియల్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ, ప్రతి ఎన్యుమరేటర్ తనకు కేటాయించిన ఎన్యుమరేషన్ బ్లాక్ పరిధిలో సర్వే సకాలంలో పూర్తి చేసేందుకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని, సర్వే షెడ్యూల్ ప్రజలకు ముందస్తుగా అందజేయాలని, సర్వే సమయంలో కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు రేషన్ కార్డ్ ధరణి పాస్ పుస్తకాలు అందుబాటులో ఉంచుకునేలా ప్రచారం చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో రామగుండం మున్సిపల్ కమిషనర్, రామగుండం తహసిల్దార్ కుమారస్వామి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా గొంతుక
E-Paper.prajagonthukadigital.net
సబ్ ఎడిటర్ చింతల మధుకృష్ణ
డిజిటల్ పత్రిక
శనివారం 02 నవంబర్ 2024

# దుమ్ముగూడెం ఎస్ ఎల్ ఎస్ పవర్ ప్లాంట్ కార్మికుల వేతనాలు పెంచాలి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



దుమ్ముగూడెం లోని మినీ హైడల్ ప్రాజెక్టు ఎస్ ఎల్ ఎస్ పవర్ ప్లాంట్ కార్మికుల వేతనాలు పెంచాలని, లేనిపక్షంలో నవంబర్ 15వ తేదీ తర్వాత నిరవధిక సమ్మె చేస్తామని, సిఐటియు ఆధ్వర్యంలో పవర్ ప్లాంట్ కార్మికులు శుక్రవారం ప్రాజెక్టుయాజమాన్యానికి, దుమ్ముగూడెం ఎస్ఎల్ఎస్ పవర్ ప్లాంట్ మేనేజర్ జనార్ధన్ కి సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మాచారి, తెలంగాణ రాష్ట్ర యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్(యుఈఈయు) జిల్లా అధ్యక్షులు కొలగాని రమేష్ మాట్లాడుతూ వేతన ఒప్పంద గడువు ముగిసి 18 నెలలు కావస్తున్నప్పటికీ ఎస్ ఎల్ ఎస్ పవర్ ప్లాంట్ యాజమాన్యం వేతనాలు పెంచకుండా తీవ్ర జాప్యం చేస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికీ పలు దఫాలుగా యాజమాన్యానికి వేతనాలు పెంచాలని, స్కిల్డ్ మార్పు చేయాలని కోరుతూ వినతి పత్రాలు అందజేయడం జరిగిందని, అయినప్పటికీ యాజమాన్యం వైపు నుంచి స్పందన లేదని అందుకనే సమ్మె చేయాలని నిర్ణయానికి కార్మికులు వచ్చారని సిఐటియు తెలిపింది .ధరలు పెరుగుదల విపరీతంగా ఉందని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచే విధంగా గతంలోని ఒప్పందం జరిగిందని, ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఒప్పందం ప్రకారం వేతనాలు పెరగాల్సి ఉందని, ఈ విషయాన్ని యాజమాన్యానికి గుర్తు చేసినప్పటికీ యాజమాన్యం అందుకు అనుగుణంగా చర్చలు జరపటం లేదని, మొండిగా వ్యవహరిస్తుందని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. నవంబర్ 15వ తేదీ లోపు వేతనాల పెంపుదల, స్కిల్డ్ మార్పు గురించి, బోనస్ లేదా పండుగ అలవెన్స్ చెల్లించే విషయమై యాజమాన్యం చర్చలు జరిపి ఒప్పందం చేయాలని లేనియడల 15వ తేదీ తర్వాత నిరవధిక సమ్మె చేస్తామని నోటీస్ ద్వారా యాజమాన్యానికి సిఐటియు నాయకులు తెలియజేశారు. యాజమాన్యంపై ఒత్తిడి పెంచేందుకు నవంబర్ 7వ తేదీన ప్రాజెక్టు గేటు ముందు ధర్నా నిర్వహించాలని నవంబర్ 13వ తేదీన ప్రాజెక్టు గేటు ముందు ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టాలని యూనియన్ నిర్ణయించింది .ఈ ఆందోళన పోరాటాలకు యాజమాన్యం స్పందించకపోతే అనివార్యంగా సమ్మెలోకి వెళ్లాల్సి వస్తుందని సమ్మె జరిగితే అందుకు ఎస్ఎల్ఎస్ పవర్ ప్లాంట్ యాజమాన్యం బాధ్యత వహించవలసి ఉంటుందని సిఐటియు నాయకులు తెలిపారు. వేతనాల పెంపుదల కోసం ఎస్ఎల్ఎస్ పవర్ ప్లాంట్ కార్మికులు చేస్తే పోరాటాలకు సిపిఎం పార్టీ తరఫున అండగా ఉంటామని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ రైతు సంఘం మండల అధ్యక్షులు యలమంచి శ్రీనివాస్ దుమ్ముగూడెం శాఖ నాయకులు సతీష్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్ ఎల్ ఎస్ పవర్ ప్లాంట్ కార్మికుల యూనియన్ అధ్యక్షులు కె.ప్రకాష్ కార్యదర్శి నాగేశ్వరరావు,నాయకులు నగేష్,నరేంద్ర,రాజు,సతీస్,చిరంజీవితదితరులు పాల్గొన్నారు.

## లింగోటంలో ఓ దుకాణంలోకి నాగుపాము



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట పట్టణంలో లింగోటంలో ఓ దుకాణంలోకి నాగుపాము వచ్చింది. దీంతో స్థానికులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. డిఎఫ్ఓ రోహిత్ గోపిడి, మన్ననూర్ రేంజర్ రవికుమార్ ఆధ్వర్యంలో అమ్రాబాద్ ఎంపిడిఓ ఆఫీసులో జూనియర్ అస్సిటెంట్ గా పనిచేస్తున్న సుమన్ పామును పట్టుకున్నారు. అనంతరం దాన్ని అడవిలో వదిలినట్లు అధికారులు తెలిపారు. పాములు కనిపించినా, ఇళ్లలోకి వచ్చినా వాటిని చంపొద్దని, తమకు సమాచారం ఇవ్వాలని ఫారెస్ట్ అధికారులు తెలిపారు.

## శ్రీలక్ష్మి నంబూలాద్రి స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే విజయరమణ రావు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :










సుల్తానాబాద్ మండలం, దేవునిపల్లి గ్రామంలోని శుక్రవారం శ్రీలక్ష్మి నరసింహ నంబులాద్రి స్వామి వారి దర్శించుకొని దేవాలయంలో స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ముందుగా ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యే కి ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.దర్శన అనంతరం ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేశారు. ఆ తర్వాత గ్రామస్తులు ఎమ్మెల్యే ని ఘనంగా సత్కారించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట నవంబర్ 01



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని గ్రామాలలో ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు శుక్రవారం జోగంపల్లి, కొప్పుల,వసంతాపూర్-1 %డ% 2 సెంటర్లు, సూర్యనాయక్ తండా, కాట్రపల్లి, ప్రగతిసింగారం, పత్తిపాక, మైలారం, గట్లకానిపర్తి గ్రామాలలో ఐకేపీ, ఓడీసీయంఎస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై, ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలల్లో విక్రయించాలని రైతులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రేడ్ ఏ రకం క్వింటాల్ వరి ధాన్యానికి రూ.2320 ఇస్తుందని, అదేవిధంగా, సాధారణ రకానికి రూ.2300 ఇస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా, క్వింటా ధాన్యానికి అదనంగా మరో రూ.500 బోనస్ కూడా ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజ్వల్ సీఈవో పి.రామమూర్తి మండలంలోని నూర్జహాన్ పల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని అందజేశారు. ఇట్టి విషయంపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి నూర్జహాన్ పల్లి గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి వైస్ చైర్మన్ మారేపల్లి రవీందర్ డైరెక్టర్లు, మండల అధ్యక్షులు దుధిపాల బుచ్చిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామల అధ్యక్షులు, నాయకులు ఐకెపి సభ్యులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేకు గ్రామ ప్రజలు, సహకరించాలి: కాసిందేవిపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష్

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్




ములుగు నవంబరు 1: తెలంగాణ ప్రభుత్వం, రాష్ట్ర వ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ను నవంబర్ 06. 2024 నుండి ప్రారంభిస్తున్న,నేపథ్యంలో ముందస్తుగా నవంబర్ 01.2024నుండి నవంబర్ 03.2024 వరకు అధికారులు గ్రామంలోఎన్ని ఇండ్లు ఉన్నాయని దానికి హౌస్ లిస్టింగ్ సర్వే నిర్వహించి ప్రతి ఇంటికి స్టిక్కర్స్ వేయడం జరుగుతుంది ప్రతి 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ ను ప్రభుత్వం నియమించింది. మి ఇంటికి వచ్చిన ఎన్యుమరేటర్ కి వారు అడిగిన వివరాలు తెలియజేసి సర్వేను విజయవంతం చేయవలసిందిగా కాసిందేవిపేట పంచాయతీ కార్యదర్శి సిహెచ్ సంతోష్ గ్రామ ప్రజలకు తెలియజేశారు.

# అమరవీరుల సంస్మరణ సభలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్కోడు నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల సంస్మరణ సభల సందర్భంగా సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో మర్కోడు గ్రామంలో ప్రదర్శన నిర్వహించటం జరిగింది. అనంతరం సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయం లోని అమరుడు కా.పాయం లక్ష్మయ్య స్థూపం ఎర్ర జెండ ఎగురవేసి విప్లవ జోహర్లు అర్పించటం జరిగింది. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బాణోత్ ఊక్లా మాట్లాడుతూ.భూమి,భుక్తి, విముక్తి కై.దున్నే వాడికే భూమి నినాదంతో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మొదలుకొని నక్సల్బరీ, శ్రీకాకుళం గిరిజన సాయుధ రైతాంగ పోరాటాల్లో వేలాది వీరులు అమరులయ్యారు. అంతే కాకుండా కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి చూపిన ప్రతిఘటన పోరు మార్గంలో ముఖ్యంగా గోదావరి లోయ పరివాహక ప్రాంతాల్లో జరుగుతున్న ప్రతిఘటన పోరాటాలలో పోలీసు బూటకపు ఎదురుకాల్పుల్లో కొందరు, అనారోగ్యంతో కొందరు అమరులయ్యారని వారి పోరాటాల ఫలితంగానే నేడు గిరిజన ప్రాంతాలు, పట్టణ ప్రాంతాలు కనీస అభివృద్ధికి నోచుకున్నాయని సుదీర్ఘమైన భూమి సమస్యను పక్కకు నెట్టేందుకు, విప్లవోద్యమన్ని అణిచివేసేందుకు అభివృద్ధి జపంతో పాలకులు ప్రజలను నేడు పక్కదోవ పట్టిస్తున్నారు. బ్రాహ్మణీయ హిందుత్వ భావజాలంతో అధికారంలోకి వచ్చిన మోడీ నాయకత్వంలో మతం పేరుతో దేశంలో మతోన్మాద దాడులు పెరిగినాయి. దళితుల మీద దాడులు తీవ్రంగా జరుగుతున్నాయి. అటవి హక్కుల చట్టం సవరణ పేరుతో అడవి నుండి అదివాసులను ఖాళీ చేపిస్తూ అడవి సంపద బహుళ జాతి కంపెనీలకు కట్టపేట్టెదుకు తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. ఈ క్రమంలో పాలకుల కుట్రలను చిత్తు చేస్తూ గోదావరిలోయ ప్రతిఘటన పోరాటం కొనసాగుతుందని దేశంలో ప్రతిఘటన పోరాటాలను ఉధృతంచేస్తామని పేర్కొన్నారు.

## కార్మికులకు సహకరించిన కంపెనీల యాజమాన్యాలకు కృతజ్ఞతలు



కార్మిక నాయకులు చింతల నాగరాజు కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో జీడిమెట్ల పారిశ్రామిక వాడలో దీపావళి సందర్భంగా జీడిమెట్ల లో చింతల నాగరాజు యూనియన్ అధ్యక్షులుగా ప్రాతినిధ్యం వహిస్తున్న పలు కంపెనీల ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులు చింతల నాగరాజు ను కలిసి బోనసు శాలరీ బోనస్ ఇప్పించినందుకు ధన్యవాదాలు తెలియజేసారు.ఈ సందర్భంగా కార్మిక నాయకులు చింతల నాగరాజు మాట్లాడుతూ కార్మికులందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేసీ సాలరీ తో పాటు బోనస్ ఇచ్చినందుకు కంపెనీ యాజమాన్యాలను అభినందించారుఅదే విదంగా కార్మికుల పట్ల కంపెనీ యాజమాన్యాలు సోదర భావం తో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి,భాస్కర్ రెడ్డి, వాసు నాయుడు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ద్వారా బాధితుడికి ప్రభుత్వ సహాయం

ఎన్ పి ఆర్ డి రాష్ట్ర సభ్యులు ఆశన్నగారి భుజంగారెడ్డి సహకారంతో బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక/రంగారెడ్డి జిల్లా బ్యూరో



కొందుర్గు మండలం శ్రీరంగాపురం గ్రామానికి చెందిన బుయ్యని పద్మ అనారోగ్యంతో కొంతకాలంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆమెకు ఆర్థిక సహాయం అవసరమని ఎన్ పి ఆర్ డి రాష్ట్ర సభ్యులు ఆశన్నగారి భుజంగారెడ్డి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. దీనికి స్పందించిన ఖమ్మం, వరంగల్, నల్గొండ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ. 16,500 చెక్కును మంజూరు చేశారు.ఈ చెక్కును శుక్రవారం నాడు వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర సభ్యులు ఆశన్నగారి భుజంగారెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు.ప్రభుత్వ సహాయం అందించినందుకు బాధిత కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి మరియు సహకారాన్ని అందించిన ఆశన్నగారి భుజంగారెడ్డి, అలుగుబెల్లి నర్సిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఏకలవ్య పాఠశాలను సందర్శించిన డీఎంహెచ్ఓ



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:

దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల ఏకలవ్య బాయ్స్ మరియు గర్ల్స్ హాస్టల్ ను డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కర్ నాయక్ , జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ బాలాజీ నాయక్ మరియు నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మధువరణ్ సందర్శించారు. హాస్టల్లోని వంటగది, పిల్లల డార్మెటరీస్, సిక్ రూమ్, టాయిలెట్స్ ను మరియు హాస్టల్ పరిసరాలను పరిశీలించారు. సిక్ రూంలో ఉన్న పిల్లలతో వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ , స్టాఫ్, ఇతర విద్యార్థులతోటి మాట్లాడారు. ప్రిన్సిపాల్ని ప్యూరిఫైడ్ లేదా క్లోరినేట్ చేసిన నీటిని మాత్రమే పిల్లలకు అందించాలని ఆదేశించారు. పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అలాగే పరిశుభ్రమైన మరియు తాజా అయిన ఆహారం, నీరు మాత్రమే స్వీకరించాలని తెలిపారు. అందరూ తప్పనిసరిగా బాత్రూంకి వెళ్లి వచ్చినప్పుడు, ఇంకా ఆహారం మరియు నీరు సేవించేటప్పుడు తప్పనిసరిగా చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. ఆరోగ్యపరమైన ఏ సమస్య వచ్చినా వెంటనే హాస్టల్లోని ఏఎన్ఎంకి తెలియచేసి దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. హాస్టల్ సిబ్బందికి హాస్టల్ పరిసరాల్లో నీరు ఎక్కడా నిలువ లేకుండా చూడాలని మరియు శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమం అనంతరం దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఎంహెచ్ఓ డాక్టర్ భాస్కర్ నాయక్ తనిఖీ చేశారు. తనిఖీలో ఈడిడి క్యాలెండర్, డెలివరీ రూమ్, వార్డ్స్, లేబరేటరీ మరియు అన్ని రిజిస్టర్లు వెరిఫై చేశారు. సిబ్బందిని సీజనల్ డిసీజెస్ మరియు గర్భిణీ స్త్రీలకు అందించే సేవలపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పుల్లారెడ్డి, సూపర్వైజర్ ఈశ్వరమ్మ, ఆరోగ్య కేంద్రం మరియు హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

# విజయవంతమైన టీ జి పి ఏ ఖమ్మం జిల్లా కమిటీ సమావేశం

ప్రజా గొంతుక న్యూస్ / బోనకల్.ప్రతినిధి మంద అశోక్



మధిర మండలం రొంపిమల్ల గ్రామంలో తెలంగాణ గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట లోకేష్ మాట్లాడుతూ జిల్లా కమిటీ ఏర్పడి 8 నెలల సుదీర్ఘ కాలంలో ఖమ్మం జిల్లాలో ఉన్న అన్ని గురుకుల ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ మరియు జనరల్ గురుకులాలను సందర్శిస్తూ గురుకులాల్లో ఉన్నటువంటి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తూ విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్య వైద్యం పౌష్టికాహారం పరిశుభ్రమైన పరిసరాలు మరియు మౌలిక వసతులు కల్పించే దిశగా కృషి చేయడం జరుగుతున్నది అని తెలిపారు టీజీపీఏ జిల్లా అధ్యక్షులు గొల్లమందల శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ ఇప్పటివరకు ఏర్పాటు చేసుకున్న మండల కమిటీలో చిత్తశుద్ధితో వారి వారి మండలాల పరిధిలోని గురుకులాలను సందర్శిస్తూ సమస్యలను జిల్లా కమిటీ దృష్టికి తీసుకురావాలని కోరారు ప్రధాన కార్యదర్శి పొట్ట పింజర చిట్టిబాబు గారు మాట్లాడుతూ ఇప్పటివరకు జిల్లాలో ఏర్పాటు చేసుకున్న మండల కమిటీలో పూర్తిస్థాయి కమిటీలను ఏర్పాటు చేసే దిశగా ప్రయత్నాలు ప్రారంభించాలని కమిటీలు వేయనిచోట నూతన కమిటీలను ఏర్పాటు చేయాలని సమాచారం అందించాలని ప్రతి గురుకులంలో పేరెంట్స్ కమిటీలను ఏర్పాటు చేశారా లేదా తెలుసుకొని కమిటీలు లేనిచోట పేరెంట్స్ కమిటీలు త్వరగా ఏర్పాటు చేసే దిశగా ప్రయత్నాలు చేయాలని విద్యార్థులకు ఈ సంవత్సరం ప్రోగ్రెస్ కార్డులు ఇచ్చే విధంగా సిబ్బందితో మాట్లాడాలని పిల్లలు ఆహార విషయంలో మెనూ తప్పక పాటించాలని అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు ఉప ముఖ్యమంత్రివర్యులు గురుకులంలో ఉన్న పిల్లలకు మెస్ చార్జీలు కాస్మటిక్ ఛార్జీలు పెంచినందుకు వారికి అభినందలు తెలియజేస్తూ ఈ నెల నుండి పిల్లలకు పెరిగిన ధరలు అమలయ్యే విధంగా చూడాలని కోరారు ఏ విధంగా ఈ సమావేశంలో జిల్లా కోశాధికారిగా దర్శికిరణ్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా కవితను మధిర మండల అధ్యక్షులుగా కనకపుడి రామును వైరా మండల అధ్యక్షులుగా ఆదూరి బాబురావు ని నియమించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వరకాల విజయ కుమారి జిల్లా ఉపాధ్యక్షులు ముత్యాల రాజు జిల్లా జాయింట్ సెక్రెటరీ చప్పిడి అనూష వెంకట్రావు సోషల్ మీడియా కన్వీనర్ జిల్లా సెక్రెటరీ కొల్లివర్మ మరియు కల్చరల్ విభాగం చాపల మడుగు కోటేశ్వరావు బోనకల్ మండల టీజీపిఏ అధ్యక్షులు ఇరుగు పుల్లారావు( ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ ) ఎర్రుపాలెం మండల అధ్యక్షులు గుడేటి బాబురావు ప్రధాన కార్యదర్శి ఇనపనూరి రవికుమార్ జిల్లా కమిటీ సభ్యులు సగుర్తి ముత్యాలరావు గారు వైరా మండల ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ప్రసాద్ రావు మధుర మండల కమిటీ సభ్యులు కనకపుడి సుధాకర్ మరియు పేరెంట్స్ పాల్గొన్నారు.

# ప్రముఖ పర్యాటక కేంద్రంగా మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి చేస్తాము

ఎసి క్రూజ్ బోట్, కంటైనర్ రెస్టారెంట్ ల ఏర్పాటు, పార్క్ నిర్మాణం తో మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి
మినీ ట్యాంక్ బండ్ వద్ద బోటింగ్ ఏర్పాట్లు పరిశీలించిన రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సహకారంతో మినీ ట్యాంక్ బండ్ ను మంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం సద్దల చెరువు మినీ ట్యాంక్ బండ్ వద్ద బోటింగ్ ను ఆయన పరిశీలించారు. జిల్లా కాంగ్రెస్ నాయకులతో కలిసి మినీ ట్యాంక్ బండ్ పరిసర ప్రాంతాలలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం, సిద్దిపేట మాదిరిగా మినీ ట్యాంక్ బండ్ ను అభివృద్ధి చేసి సూర్యాపేట ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తామని అన్నారు. కోటి రూపాయల వ్యయంతో ఆధునిక క్రూజ్ ఎసి బోట్ ను తీసుకుని వస్తామని అన్నారు. బర్త్ డే పార్టీలకు, కుటుంబం తో సరదాగా గడపడానికి ఎసి క్రూజ్ బోట్ అనుకూలంగా వుంటుందని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ వద్ద ప్రముఖ కంపెనీల సహకారంతో అద్భుతమైన పార్క్ నిర్మాణం చేస్తామని అన్నారు. మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి కోసం పర్యాటక శాఖ నుంచి పది కోట్ల రూపాయలు కేటాయించినట్లు చెప్పారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో కంటైనర్ రెస్టారెంట్ లు ఏర్పాటు చేస్తామని, సూర్యాపేట ప్రజలకు పండుగలు, సెలవులలో కుటుంబం తో కలిసి సంతోషంగా గడిపే విధంగా మినీ ట్యాంక్ బండ్ ను అభివృద్ధి చేస్తామని చెప్పారు. మినీ ట్యాంక్ బండ్ వద్ద సిసిటివి కెమెరాలు, ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. దీపావళి పర్వదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలతో కలిసి కాకర పూలు కాలుస్తూ సందడి చేశారు. దీపావళి అందరి జీవితాల్లో వెలుగు నింపాలని జిల్లా ప్రజలకు దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు షఫి వుల్లా, వెలుగు వెంకన్న, నామా అరుణ, ఎడ్ల గంగాభవాని, నాయకులు ముదిరెడ్డి రమణారెడ్డి, గట్టు శ్రీనివాస్, జ్యోతి కరుణాకర్, బంటు చొక్కయ్య, డాక్టర్ రామ్మూర్తి యాదవ్, ఫరూక్, రమేష్ నాయుడు, ధర్మా నాయక్, వల్దాస్ దేవేందర్,యాట ఉపేందర్, మహిళా నాయకులు పూర గాయత్రి, పాల్గొన్నారు.

# రైతులకు వాతారవరణ ఆధారిత సూచనలు... వ్యవసాయ అధికారి బి. భాస్కర్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :



ఓదెల మండల పరిధిలో కొలనూరు రైతు వేదిక సమీపంలో వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన మండల వ్యవసాయ అధికారి బి భాస్కర్ మాట్లాడుతూ,, రాబోవు 2-3 రోజుల్లో జిల్లాలో వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ,రైతులు తమ వరి పొలం కోతలను వాయిదా వేసి 4 రోజుల తర్వాత చేపట్టవలసిందిగా తెలియ చేయడమయినది అని .ఇదివరకే కోసిన రైతులు ,పొలం వద్దనే తమ ధాన్యాన్ని టార్పాలిన్ తో కప్పుకొని తడవకుండా చూసుకోవాలి. జిల్లాలో 3-4 రోజుల తర్వాత పొడి వాతావరణం ఉంటుంది కావున ,కోతలు నిర్వహిస్తే వరి ధాన్యాన్ని నిర్దేశించిన తేమ శాతం 17 % వచ్చే వరకు ఆరబెట్టుకునేందుకు అవకాశం ఉంటుంది పచ్చి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకొని వస్తే ధాన్యం తరుగుతో రైతాంగం నష్టపోయే అవకాశం ఉంటుందని జిల్లా అధికార యంత్రాంగం సూచించడం తో రైతులందరూ అప్రమత్తంతో ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఈఓ రాకేష్. తో పాటు రైతులు పాల్గొన్నారు మరియు రైతులు పాల్గొన్నారు.

# 40% డైట్ చార్జెస్ పెంచినందుకు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం గురుకుల పాఠశాల విద్యార్థులకు శుభవార్త చెప్పిన తెలంగాణ ప్రభుత్వంమన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్ని గురుకుల పాఠశాలలకు దీపావళి సందర్భంగా శు భవార్త చెప్పారు. విషయం ఏమిటి అంటే ఇంతకు ముందు ఉన్న డైట్ చార్జెస్ కు అదనంగా 40% పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల భద్రాద్రి కోతగూడెం జిల్లా ఆర్ సి ఓ,ఎం జె పి టి. బిసి బాయ్స్ రామవరం, కొతగూడెం ప్రిన్సిపాల్ ఎస్.కె.నాజియా బేగమ్,ఏటీపీ ఎస్.కె. ఫిరోజ్ సుల్తానా, డిప్యూటీ వార్డెన్ ఎన్. వెంకటేశ్వర్లు. తదితర ఉపాధ్యాయ బృందం తమ ఆనందాన్ని తెలియజేశారు.అలాగే పెరిగిన డైట్ చార్జెస్ యొక్క సమాచారాన్ని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది.అలాగే విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలని ప్రోత్సహిస్తున్న ప్రభుత్వానికి మా యొక్క గురుకులం ఎం జె పి టి. బిసి బాయ్స్,రామవరం, కొత్తగుడెం విద్యార్థుల తరుపున తెలంగాణ ముఖ్యమంత్రి కి,ఉప ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# సమగ్ర కుటుంబ ఇంటింటా సర్వేలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలి... బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్

సమగ్ర కులాల ఆర్థిక, సామాజిక, రాజకీయ స్థితిగతులు తెలుసుకునేందుకు సర్వే

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :







రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సమగ్ర కుటుంబంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనే విజయవంతం చేయాలని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ అన్నారు. శుక్రవారం బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ , బీసీ కమిషనర్ బాల మాయ దేవితో కలిసి కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లోని ఆడిటోరియం హాల్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని సమగ్ర కులాల స్థితిగతుల పై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. అభిప్రాయాల సేకరణ కార్యక్రమం అనంతరం బీసి కమిషన్ చైర్మన్ నిరంజన్ పాత్రికేయులతో మాట్లాడుతూ బృహత్తరమైన కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని, సమగ్రంగా అన్ని కులాల వారు ఎంతమంది, ఏ స్థితిగతులలో ఉన్నారో తెలుసుకుంటుందని అన్నారు. బీసీలకే పరిమితం కాకుండా ఓసిలు, ఎస్సీ, ఎస్టీ ,మైనారిటీ, సంచార జాతుల ఆర్థిక సామాజిక పరిస్థితి తెలుసుకునే ప్రయత్నం చేపట్టామని అన్నారు. బీసీ కమిషన్ ఎవరి ఒత్తిడులకు గురి కాకుండా ఉన్నది ఉన్నట్లు నివేదిక రూపొందించి సమర్పిస్తామని అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో అభిప్రాయాలు తెలియజేసిన వారు క్షేత్రస్థాయిలో జరిగే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొని ఎన్యుమరేటర్లకు వివరాలు తెలియజేయాలని చైర్మన్ సూచించారు. జనాభాలో ఆయా వర్గాల జనాభా శాతం నిర్ధారించే బాధ్యత వారి పైనే ఉంటుందని, త్వరలో ప్రారంభమయ్యే ఇంటింటి సర్వే లో ప్రజలు పాల్గొని వారి వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని, ఈ విషయాన్ని ఏ కుల సంఘం విస్మరించరాదని అన్నారు. రాజకీయ పార్టీల విధి విధానాలు వేరైనప్పటికీ ఈ కార్యక్రమంలో ఆటంకాలు,అపోహలు సృష్టించే ప్రయత్నం చేయవద్దని ఆయన కోరారు. కర్ణాటక లో చేపట్టిన సర్వే వివరాలు 10 సంవత్సరాలు గడిచిన బయట పెట్టలేదని , తెలంగాణలో మాత్రం పారదర్శకంగా సర్వే చేపడుతున్నామని అన్నారు. ముఖ్యమంత్రితో సమావేశమై దీనిపై చర్చించిన సమయంలో అడ్వకేట్ జనరల్ సైతం పాల్గొన్నారని తెలిపారు. ప్రస్తుతం తాము ఒక పార్టీకి చెందిన వారం కాదని అన్నారు. కోర్టు ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తామని అన్నారు. న్యాయ నిపుణుల సలహాల మేరకు బీసీ కమిషన్ కార్యక్రమాలు యాథా విధిగా కొనసాగు తాయని చైర్మన్ తెలిపారు. ఉదయం నుంచి అనేక మంది ప్రతినిధులు వారి విజ్ఞప్తి తెలియజేశారని, కులాల స్థితిగతుల గురించి కమిషన్ దృష్టికి తీసుకుని వచ్చారని అన్నారు.బీసీ కమిషన్ ఆహ్వానం మేరకు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న 4 జిల్లాల కలెక్టర్లకు కమిషన్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల గోడు కలెక్టర్లు నేరుగా తెలుసుకోవడం మంచిదని, సమాజంలో ఉన్న అనేక కులాల గురించి మనకు తెలియదని, ఇటువంటి ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో అన్నారు. బీసి కమిషన్ సభ్యులు మాట్లాడుతూ, ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, డాక్టర్ సంజయ్, ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ ప్రజా ప్రతినిధులు రవీందర్ సింగ్, చెల్లా స్వరూప, పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతిక మొదలగు ప్రజా ప్రతినిధులు గెస్ట్ హౌస్ కు వచ్చి తమను కలిసి అభిప్రాయాలు తెలియ జేశారని అన్నారు.బిసి కుల గణన తెరమీదకి వచ్చిన తరువాత బీసీ కులాలే కాకుండా ఎస్సీ, ఎస్టీ, ఓసీలలోని అన్ని కులాలకు సంబంధించి లెక్కలు తేలాలని సర్వే జరుగుతుందని, అందులో భాగంగా బీసీ కమిషన్ సంబంధించి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ గురించి వచ్చినప్పటికీ ప్రజల స్థితిగతుల గురించి అందించిన అభిప్రాయాలను నోట్ చేసుకోవడం జరిగిందని అన్నారు. కులాలకు సంబంధించిన జనాభా, జీవన స్థితిగతుల వివరాలను రాబోయే 3,4 రోజులలో ప్రారంభమయ్యే కులాల సర్వేలో స్పష్టంగా అందజేయాలని సూచించారు. ప్రజాభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలు, డిమాండ్స్ నెరవేరాలంటే క్షేత్రస్థాయిలో జరిగే సర్వేలో క్రియాశీలకంగా పాల్గొనాలని, ఎన్యుమరేటర్లకు సహకరించి సమగ్ర సమాచారం అందించాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ లు కోయ శ్రీహర్ష, సందీప్ కుమార్ ఝ, బీసీ కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మి , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గడ్డి మందు తాగి యువకుడి అనుమానాస్పద మృతి...

ప్రజా గొంతుక న్యూస్ నర్మెట్ట//



మండల కేంద్రంలోని అమ్మాపూర్ గ్రామానికి చెందిన కుంటి వినయ్ అనుమానాస్పదంగా గడ్డి మందు తాగి మృతి చెందినట్లు నర్మెట ఎస్సై నైనాల నగేష్ తెలిపారు.. వివరాల్లోకి వెళితే అమ్మాపూర్ గ్రామానికి చెందిన మృతుడు కుంటి వినయ్ వయస్సు 22 సంవత్సరాలు నిన్న ఉదయం గడ్డి మందు నర్మెట ఫర్టిలైజర్ షాపులో కొనుక్కుని స్థానికంగా ఉండే అంగడిలో పురుగుల మందు తాగుతున్నానని బంధువులకు తెలియజేయగా, వారు వెంటనే స్పందించి జనగాం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అత్యవసర చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ చనిపోయాడు. మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# మానవత్వం చాటుకున్న శెట్టిపాలెం యువకులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:షేక్ షాకీర్: మిర్యాలగూడ: షెట్టిపాలెం: నవంబరు:01 నల్లగొండ జిల్లా



నల్లగొండ జిల్లా మిర్యాలగూడ వేములపల్లి మండలం శెట్టి పాలెం గ్రామ యువకులు అయినటువంటి షేక్ అఖిన్ మరియు షేక్ జుబేర్ ,నిరాశ్రయులైన ఆకలితో ఉన్న అనాధలకు మిర్యాలగూడ పరిసర ప్రాంతాలలో ఉన్న వృద్దులకు పులిహోర ప్యాకెట్లు పంపిణీ చేశారు

# జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావును సన్మానించిన హుజూర్ నగర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా



ప్రజా గొంతుక న్యూస్, హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా గ్రంధాలయ నూతన చైర్మన్ వంగవీటి రామారావును హుజూర్ నగర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ ఆధ్వర్యంలో కోదాడలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మీడియా కన్వీనర్ కందుకూరి రాము మాట్లాడుతూ...జిల్లా గ్రంధాలయ చెర్మన్ వంగవీటి రామారావు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షిస్తూ హుజూర్ నగర్ గ్రంథాలయ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరుకుంటూ శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి గల్లా వెంకటేశ్వర్లు, మున్సిపల్ కౌన్సిలర్ కస్తాల శ్రవణ్ కుమార్, ఐఎన్టీయూసి మండల అధ్యక్షులు మేళ్లచెరువు ముక్కంటి,పట్టణ ప్రధాన కార్యదర్శి ఎడవల్లి వీరబాబు, మాజీ యూత్ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి కస్తాల రవీందర్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు కస్తాల సైదులు పాల్గొన్నారు

# మానవత్వం చాటుకున్న సమతా మహేష్




ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :షేక్ షాకీర్: హాలియా: నవంబర్:01

నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీలోని అంగడి బజార్ నందు సమతా బోటిక్ వారు సమతా మహేష్ పుట్టినరోజు సందర్భంగా అక్షర కిరణం ఆనంద నిలయం లో కేక్ కట్ చేసి వికలాంగులకు పంచారుఅక్షర కిరణం తరపున జన్మదినశుభాకాంక్షలు. మీరు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ అక్షర కిరణం తరపున పుట్టినరోజు శుభాకాంక్షలు

# ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలి.మున్సిపల్ చైర్ పర్సన్



ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

దీపావళి పర్వదినం, కేదారేశ్వర స్వామి వ్రతాన్ని పురస్కరించుకుని వారి స్వగృహం లో వ్రతం నిర్వహించిన అనంతరం టపాసులు కాల్చి దీపావళి పండుగను కుటుంబ సభ్యుల నడుమ ఘనంగా జరుపుకున్న సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణ ప్రజలందరూ ఆ లక్ష్మీ దేవి అనుగ్రహం తో ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటూ ప్రజలందరికీ దీపావళి పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు





ప్రజా గొంతుక న్యూస్ పాపన్నపేట:

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు జన్మదినం సందర్భంగా శుక్రవారం ఏడుపాయల వనదుర్గా క్షేత్రంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే పేరు పై అమ్మవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కేకు కట్ చేసి,వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనంతరం చిన్నశంకరం పేట మండల పరిధి లోని కోర్విపల్లి గ్రామం దుర్గ మాతఆలయంలో హోమం పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.నాయకులు ఎమ్మెల్యే కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఇందులో భాగంగా కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి శ్రీకాంత్ అప్ప,పార్టీ మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్,నాయకులు ప్రశాంత్ రెడ్డి,ఆకుల శ్రీనివాస్,రమేష్ గౌడ్,జంగం సతీష్,గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# డిండిలో ఘనంగా గ్యార్మీ పండుగ




ప్రజా గొంతుక ప్రతినిధి, డిండి :

గ్యార్మీ పండుగ సందర్భంగా డిండి మండల కేంద్రంలో శుక్రవారం గ్యార్మీ పండుగ దర్గా షరీఫ్ వద్ద ముస్లిం మైనార్టీ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గురువారం రాత్రి మహబూబ్ షా దర్గా వద్ద ముస్లిం మైనార్టీలు వివిధ సంఘాల నాయకులు పార్టీల నాయకులు హిందూ ముస్లింలు స్నేహభావంతో భారీ ఎత్తున గంధం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడిత్య రమేష్ నాయక్ హాజరై ,భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్యార్మీ పండుగ సందర్భంగా దర్గా కమిటీకి తన వంతు సహాయంగా 50 వేల రూపాయలను కమిటీ సభ్యులకు అందజేశారు.అనంతరం వడ్త్యా రమేష్ నాయక్ కి దర్గా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అబ్దుల్ ఖాదర్,అబ్దుల్ ఖయ్యూం ,షేక్ ఉమర్,రహీం కలీం, రషీద్, అన్వర్,షేక్ ఇస్మాయిల్, షేక్ బాబా,పీర్ మహమ్మద్ ,గిరమోని శ్రీనివాసులు ,గుర్రం సురేష్, తుమ్మల వెంకటరెడ్డి,మహమ్మద్ మక్తర్,ముస్లింలు హిందువులు తదితరులు పాల్గొన్నారు.


# డిండి మండల కేంద్రంలో గ్యార్మీ దర్గా షరీఫ్ పండుగకు యాభై వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన వడ్త్య రమేష్ నాయక్



ప్రజా గొంతుక ప్రతినిధి, డిండి :


గ్యార్మీ పండుగ సందర్భంగా డిండి మండల కేంద్రంలో దర్గా షరీఫ్ కమిటీ సభ్యులకు 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన దేవరకొండ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు వాడిత్య రమేష్ నాయక్ అనంతరం దర్గా వద్ద నిర్వహించినటువంటి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు శుక్రవారం దర్గా షరీఫ్ పండుగకు విచ్చేసిన సందర్భంగా కమిటీ సభ్యులు వడ్త్య రమేష్ నాయక్ కి శాలువాతో సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అద్యక్షులు గిరమోని శ్రీను, గుర్రం సురేష్ ఎం డి రషీద్,ఫిర్ మొహమ్మద్, జంతుక రెనయ్య, జహంగీర్,రామచంద్రయ్య ఖలీల్, దర్గా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల షాపుల యూరియా దందా




చోద్యం చూస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

ప్రజా గొంతుక న్యూస్, హుజూర్ నగర్




రైతులకు సబ్సిడీ ధరకు యూరియా కట్టలను అందించాలని ప్రభుత్వం ప్రచారం చేసుకోవడమే తప్ప క్షేత్రస్థాయిలో అది అమలు కాకపోవడం లేదని ఆరుగాలం కష్టపడి వ్యవసాయం చేసుకునే రైతు వద్ద యూరియా బస్తాకు రూ. 265 తీసుకోవాల్సి ఉండగా రూ. 350 తీసుకుంటూ ఎరువుల దుకాణదారులు తమను మోసం చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని మండలాలలో ఎరువుల దుకాణాల యాజమాన్యాలు యూరియాను అధికధరకు అమ్ముతూ రైతులను దోచుకుంటున్నారని ఆరోపించారు. చరవాణి ద్వారా వ్యవసాయ అధికారికి తెలియజేసే ప్రయత్నం చేస్తే గూగుల్ హిస్టరీలో సంబంధిత అధికారి ఫోన్ నెంబర్లో 9 అంకెలు మాత్రమే ఉండడం వ్యవసాయ శాఖ నిర్లక్ష్యానికి నిలువెత్తు సాక్ష్యం. గతంలో ఇటువంటి ఘటనలు ఎన్ని జరిగినా ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా వ్యవసాయ శాఖా అధికారులు పట్టించుకోవడం లేదని వ్యాపారుల దోపిడీని అరికట్టకపోతే రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని రైతులు హెచ్చరించారు.

# చలివాగు ప్రాజెక్టు చెరువులో ఉచిత చేప పిల్లలను వదిలిన ఎమ్మెల్యే



ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట నవంబర్ 01

హన్మకొండ జిల్లా శాయంపేట మండలంలోని జోగంపల్లి చలివాగు ప్రాజెక్టు చెరువులో హన్మకొండ జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత చేప పిల్లలను వదిలే కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి నాగమణి, కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు 72వేల ఉచిత చేప చేపలను వదిలారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మత్యకారుల ఆర్థికాభివృద్ధికి నూరు శాతం రాయితీపై ఉచిత చేప పిల్లలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మత్యకారుల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఉచిత చేప పిల్లలు పంపిణీ ద్వారా మత్యకారులకు ఆదాయ వనరులను మెరుగుపరుచుకోవడంతో పాటు జలాశయాలల్లో చేపల ఉత్పత్తిని పెంచేందుకు దోహదపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ చైర్మన్ గండి రాజమౌళి వైస్ చైర్మన్ ఐరబోయిన రాజు పాలకవర్గ డైరెక్టర్లు, మత్యశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ గోపాలరావు

**ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.**



ములుగు నవంబర్ 1: ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన డాక్టర్ గోపాలరావు, బదిలీపై వెళ్లిన డాక్టర్ అప్పయ్య గార్లను డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ విపిన్ కుమార్, జిల్లా ప్రోగ్రామ్స్ ఆఫీసర్స్, కార్యాలయ సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యులు ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం డాక్టర్స్ డెమో ఏ ఎం ఓ , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సబ్ యూనిట్ ఆఫీసర్స్ , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సూపర్వైజర్స్ ఫార్మసిస్టులు, కార్యాలయ డిఇ వోస్ సిబ్బంది, కార్యాలయ సబ్ ఆర్డినెన్స్ మొదలగు వారు శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు.తరువాత ఏర్పాటు చేసిన సమావేశంలో ఉద్దేశించి నూతన పదవీ బాధ్యతలు చేపట్టిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు మాట్లాడుతూ, వైద్య ఆరోగ్యశాఖ లక్ష్యాలను చేరాలంటే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లో పనిచేస్తున్న ఆశా కార్యకర్తల మొదలుకొని, వైద్యాధికారుల వరకు అందరూ కలిసి కట్టుగా ఐక్యమత్యంతో ఉండి, అంకిత భావంతో పని చేస్తేనే రాష్ట్ర ప్రభుత్వము నిర్దేశించిన లక్ష్యాలను చేరుకొనగలమని, చెప్పారు, జిల్లాలో మానవ వనరుల కొరత ఉందని దీనిని పై అధికారుల దృష్టికి తీసుకు వెళ్తానని వివరించారు. ఉద్యోగులలో ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వైద్య శాఖలోని జాతీయ కార్యక్రమాలు అయినా మాతా, శిశు ఆరోగ్య సంరక్షణ, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం,అసంక్రమిక వ్యాధులు నియంత్రణ, టీబీ కంట్రోల్, కీటక జనిత వ్యాధుల నియంత్రణ మొదలగు కార్యక్రమాల పై దృష్టిని సారించి, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నూటికి నూరు శాతం లక్ష్యాలను సాధించాలని తెలిపారు, ములుగు జిల్లా 70 శాతానికి పైగా గిరిజన ప్రజలే ఉంటారని వారిని ప్రభుత్వ ఆస్పత్రులలో మాత్రమే కాన్పులు అయ్యేటట్లు చూడాలని బీపీ, షుగర్ మొదలగు అసంక్రమిక వ్యాధులను అరికట్టే భాగంలో 30 సంవత్సరాలు పైబడిన వారందరినీ పరీక్షలు నిర్వహించాలని వివరించారు. బదిలీపై వెళ్లిన డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య కు ఏ విధమైన సహాయ, సహకారాలు అందించారో ఇప్పుడు నాకూ కూడా అటువంటి సహకారాన్ని అందించాలని కోరుచున్నానని తెలిపారు. బదిలీపై వెళ్లిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ, నూతనంగా ఏర్పడిన ములుగు జిల్లాలో మానవ వనరుల కొరత ఎక్కువగా ఉన్నప్పటికీని, జిల్లా కలెక్టర్, రాష్ట్ర అధికారుల సహాయ, సహకారాలతో ముందుకు పోయామని వివరించారు. ములుగులో నాకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యా ధికారులు, సిబ్బంది వెన్నంటూ ఉండి, నన్ను ముందుకు తీసుకుపోయారని చెప్పారు. ప్రజా ప్రతినిధులు ఉన్నత స్థాయి అధికారుల, సూచనలు నన్ను ముందుకు నడిపించా యని చెప్పారు. నాకు సహాయ సహకారాలు అందించిన వారందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని చెప్పారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన అధికారి డాక్టర్ గోపాలరావు గారికి కూడా ఇదే విధమైన సహాయ,సాకారాలు అందిస్తారని ఆశిస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ విపిన్, ఐటీడీఏ డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ క్రాంతి కుమార్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ రణధీర్, డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ పవన్, డాక్టర్ భవ్యశ్రీ, డెమో సంపత్, ఏ ఎం ఓ దుర్గారావు, డిపి ఎమోస్ సాంబయ్య, సంజీవరావు, కార్యాలయ సూపరిండెంట్ విజయభాస్కర్, సీనియర్ అసిస్టెంట్ గణేష్, సబ్ యూనిట్ ఆఫీసర్స్ వెంకట్ రెడ్డి, భూపాల్ రెడ్డి, సాంబయ్య ,జిల్లా ఫార్మసీ స్టోర్ ఇన్చార్జి వినోద్, వ్యాక్సిన్ ఇంచార్జ్ స్వామి, డిపిఎం ప్రవీణ్, శమా పర్వీన్, జూనియర్ అసిస్టెంట్, ధరణి పూజిత, డాటా ఎంట్రీ ఆఫీసర్స్ కిరణ్, అనిల్ సతీష్ శరత్, దివ్య, నిఖిల్, యాదవ్ ,ఆఫీస్ సబ్ ఆర్డినేట్స్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



ప్రజాగొంతుక నవంబర్ 1 అశ్వారావుపేట నియోజకవర్గం ప్రతినిధి

అశ్వారావుపేట నియోజకవర్గం లో ములకలపల్లి మండలంలో జగన్నాధపురం సబ్ స్టేషన్ పరిధిలో చెట్లు ఫ్లనింగ్ చేయడం కారణం గా ఉదయం ఎనిమిది గంటల నుండి మద్యాహ్నం రెండు గంట వరకు సబ్ స్టేషన్ పరిధిలో లోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది అని విద్యుత్ అధికారి బి నవీన్ కుమార్ విద్యుత్ వినియోగదారులు సహకరించ గలరని కోరారు.

## ధర్మ సమాజ్ పార్టీ ప్లీనరీని విజయవంతం చేయాలి



ధర్మ సమాజ్ పార్టీ సూర్యాపేట జిల్లా కన్వీనర్ కె, శ్రీనివాస్
ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: హైదరాబాదులోని ఆదిభట్లలో నవంబర్ 3న జరిగే ధర్మ సమాజ్ పార్టీ ప్రథమ వార్షికోత్సవ ప్లీనరీ ని విజయవంతం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ సూర్యాపేట జిల్లా కన్వీనర్ కె,శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ని రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే ప్లీనరీ కి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్లీనరీ కి ధర్మసమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజు ముఖ్యంగా అతిథిగా హాజరవుతున్నారని ఈ ప్లీనరీ కి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. బహుజనులు రాజ్యాధికారం దిశగా పోరాటం చేయాలని స్వాతంత్ర్యం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా బహుజనుల జీవితాల్లో మార్పు రాలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు నిరంజన్ యాదవ్, జిల్లా కోకన్వీనర్ విజయరామరాజు, మహారాజ్ సైదులు, మహారాజ్ రమేష్, మహారాజ్ అంబేద్కర్, మహారాజ్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇథనాల్,ఫ్యాక్టరీని,ఎత్తివేయక పోతేతీవ్రప్రజాగ్రహం చవి చూడాలి.

బీజేపీ జోగులాంబ జిల్లా అధ్యక్షులుఎస్.రామచంద్రా రెడ్డి.
ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.



జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో నిర్మించబోయే ఇథనాల్ ఫ్యాక్టరీ,దుష్పరిణామాలు భవిష్యత్ తరాలను నాశనంచేస్తాయనీభారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులురామచంద్రారెడ్డిహెచ్చరించారు.అయినప్పటికీ అధికారులకు లంచాలుఇచ్చి,తప్పుదోవ పట్టించి వ్యవసాయ యోగ్యమైన భూముల్లో ఫ్యాక్టరీ నిర్మించడానికి అనుమతితెచ్చుకున్నారు.ఇక్కడున్నవి చక్కటి నల్ల రేగడి భూములు చిన్నధన్వాడకు, పెద్ద ధన్వాడకు కిలోమీటర్, రెండుకిలోమీటర్లరేడియస్‌లోనేఉన్నాయి.జనావాసాల మధ్య ఫ్యాక్టరీ వేయడంపర్యావరణానికి వ్యతిరేకం మనుషుల సంచారం,జంతుజీవజాలంలేనిచోటఈఫ్యాక్టరీలను వేసుకోవాలి. 20 కిలోమీటర్ల రేడియస్‌లో ఎలాంటిఊర్లుఉండకూడదన్ననిబంధననుతుంగలో తొక్కి అధికారులు చోద్యం చూస్తున్నారని ఆయన ఆరోపించారు. ఫ్యాక్టరీఏర్పాటుఅయితేప్రస్తుతం ఇక్కడి ఊర్లన్నీ తుంగభద్రనీటిపైఆధారపడ్డాయి. కింద తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకంనీళ్లు కూడాలేకుండాపోతయనీ,ఫ్యాక్టరీ ఏర్పాటైతే మనుషులకు కాన్సర్, ఊపిరితిత్తులు పాడావు తాయని, చర్మరోగాలు, సంతానలేమి,జెన్యూపరమైనరోగాలు,అదేవిధంగా ఫ్యాక్టరీ నుంచి వెలువడే వ్యర్థాలు తుంగభద్రలో కలిపితే పది, పదిహేను పల్లెల్లో తాగునీరు దొరకదనీ ప్రధానంగా అలంపూర్ పరివాహక ప్రాంతాల్లో కూడా పదుల సంఖ్యల్లో గ్రామాలకు తుంగభద్ర నుంచితాగునీరుఅందుతోంది. సుంకేశుల వద్ద కెసి కెనాల్‌లోనూ ఈ వ్యర్థాలుకలిపేఅవకాశముంది. ఈ కెసి కెనాల్ వాటర్‌ను తాగునీటి మరియు సాగునీటి వాటర్‌గా చాలాచోట్ల వినియోగిస్తున్నారు. జలశయాలు కూడా నింపుకుంటున్నారు. తెలంగాణతో పాటు కర్నూల్, కడప ఈ రెండు జిల్లాలకు కూడా ఫ్యాక్టరీ వల్ల ప్రమాదం ఉంటుంది. తుంగభద్ర కృష్ణ నదికి ఉపనది. సంగమేశ్వరవద్దతుంగభద్ర నీళ్లు కూడా కృష్ణా నదిలో కలిసిపోతాయి. దీంతో మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలోని చాలా ప్రాంతాల్లో నీటి కలుషితంఏర్పడుతుంది. అయితే రాబోయే రోజుల్లోసమాజంమొత్తం సోలార్ వైపు వెళ్లే అవకాశాలున్నాయి. దీంతో పెట్రోల్, డీజిల్ వినియోగాలు కూడా తగ్గిపోతాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఈఇథనాల్ ఫ్యాక్టరీవల్లదేశానికిగానీ,ప్రజలకుగానీ ఎలాంటి ఉపయోగం ఉండదు. ఫ్యాక్టరీ ప్రారంభ దశలో ఉంది కాబట్టి పూర్తిగా నిలిపివేయాలి.ఇక్కడి నుంచి ఎత్తివేయాలనీ రామచంద్రరెడ్డిహెచ్చరించారు. లేకపోతేతీవ్రప్రజాగ్రహాన్నిచవిచూడాల్సివస్తుందనిఈవిషయంలో ఫ్యాక్టరీయాజమాన్యాన్నికూడాహెచ్చరిస్తున్నా మనీఆయనతెలియజేశారు.ఈ కార్యక్రమంలోఓబీసీ జిల్లాఅధ్యక్షులుదేవదాస్, రాజోలి మండలం బీజేపీఅధ్యక్షులుసంజీవరెడ్డి, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్గవ్వలశ్రీనివాసులు, డబ్బ్యా నర్సింహా, సిద్దార్థ, హేమంత్, తేజ, నవీన్ శెట్టి, గీతరెడ్డి, శ్రీనివాసులుతదితరులు పాల్గొన్నారు.

## గృహాల జాబితా సమగ్రంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

**ప్రజా గొంతుకం మెదక్ ప్రతినిధి**





మెదక్ మున్సిపాలిటీ పరిధిలో నవాబ్ పేట నందు క్షేత్రస్థాయిలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై హౌస్ లిస్టింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలన,శుక్రవారం మెదక్ మున్సిపాలిటీ పరిధిలో నవాబ్ పేట నందు సమగ్ర ఇంటింటా కుటుంబ సర్వే ప్రక్రియలో భాగంగా గృహాల జాబితా నమోదు ప్రక్రియను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర కుటుంబ సర్వే ఈనెల 6 నుండి 18 వరకు నిర్వహణలో భాగంగా గృహాల జాబితా నమోదు ప్రక్రియను పరిశీలించడం జరిగిందని, మెదక్ మున్సిపాలిటీ పరిధిలో 18 వేల 563 గృహాలు ఉన్నాయని, ఎన్యుమరేటర్లు 126, మంది , 11 మంది సూపర్వైజర్ నియమించామని ,126 బ్లాకులుగా ఏర్పాటు చేసుకుని సర్వే ఎటువంటి లోటుపాట్లు జరగకుండా సమర్థవంతంగా నిర్వహించడానికి తగు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని తెలిపారు. సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సర్వే పై మున్సిపాలిటీ నుంచి పట్టణంలో విస్తృత ప్రచారం గావించాలని తద్వారా గృహాల్లో నివసించే ప్రజలు సర్వే నిర్వహించడానికి వచ్చే అధికారులకు సమగ్ర సమాచారం అందివ్వడానికి సిద్ధంగా ఉంటారని సర్వే వేగవంతం అవ్వడానికి కూడా దోహదపడుతుందన్నారు. ఈనెల 6 నుండి చేపట్టే సర్వే ప్రక్రియకు ప్రతి ఇంటి యజమాని ఫోన్ నెంబర్ కుటుంబ సభ్యుల యొక్క ఆధార్ కార్డు, రేషన్ కార్డు, భూమికి సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకం సమగ్ర సమాచారంతో సిద్ధంగా ఉండి సర్వేకు వచ్చిన అధికారులకు సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి ఇంటిని కచ్చితంగా ఈ సర్వే ప్రక్రియలో భాగస్వామ్యం చేయాలని, హౌస్ లిస్ట్ ప్రక్రియ చేపట్టినప్పుడు ప్రజలకు ఈ సర్వేపై పూర్తి అవగాహన చేసుకుంటూ కొనసాగింపు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.